COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : 12.7.2016

# అక్రమ అరెస్టులకు ఖండన

వెలగపూడిలో సచివాలయం నిర్మాణ ప్రాంతంలో గోడ కూలి ప్రమాదానికి గురైన భవన నిర్మాణ కార్మికులకు న్యాయం చేయాలని ఆందోళన చేస్తున్న సిపియం నాయకులను చర్చలకు రమ్మని పిలిచి అక్రమంగా అరెస్టులు చేయడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది.

తాత్కాలిక సచివాలయం మొదటి భవనంలోని మొదటి అంతస్తు గోడ కూలి బుధవారం ఐదుగురు భవన నిర్మాణ కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. సచివాలయ నిర్మాణ పనులు మొదలు పెట్టినప్పటి నుండి ఇప్పటికే ఇద్దరు కార్మికులు మృతి చెందారు. అయినప్పటికీ వారికి కనీస భద్రత, సదుపాయాలు కల్పించడంలో నిర్మాణ కంపెనీలు ఎటువంటి శ్రద్ధ చూపని ఫలితంగా ప్రమాదాలు పునరావృతమవుతున్నాయి. కార్మిక చట్టాలు యధేచ్ఛగా ఉల్లంఘించబడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. కార్మికులకు న్యాయం చేయాలని ఆందోళన చేస్తున్న వారిని చర్చలకు రమ్మని పిలిచి పోలీసులు నాయకులను అరెస్టు చేయడం దుర్మార్గం. ఈ చర్య కార్మికులకు వ్యతిరేకంగా పోలీసులు, అధికారులు, నిర్మాణ కంపెనీలతో కుమ్మక్కయ్యారనడానికి నిదర్శనం. అరెస్టు చేసిన సిపియం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సి.హెచ్.బాబూరావు, రాజధాని డివిజన్ కార్యదర్శి రవి, సిఐటియు నాయకులు నవీన్, లెనిన్ తదితరులను వెంటనే విడుదల చేయాలని, అలాగే గాయపడిన కార్మికులకు నష్ట పరిహారం చెల్లించాలని సిపియం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది.

(పెనుమల్లి మధు)
రాష్ట్ర కార్యదర్శి